# నవభూమి

# హైదరాబాద్

25 మార్చి ,2025 మంగళవారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# ప్రభుత్వ తీరుపై గుస్సా

- నగరాభివృద్ధికి నిధులేవీ..బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే వివేకానంద్
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బ తీసింది
- ప్రభుత్వం ప్రజలపై రు.6కోట్ల భారం మోపింది
- తెలంగాణలో పెట్టుబడులు విషయంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

2



**హైదరాబాద్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం లో లో లోహైదరాబాద్ నగరాభివృద్ధిలో వివిధ శాఖలకు నిధుల కేటాయింపులు, నిధుల విడుదలపై జరిగిన చర్చలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హైదరాబాద్ నగరాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. గత బడ్జెట్లోజీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు కేటాయించినా రూ.1200 కోట్లే విడుదల చేశారు. అదేవిధంగా హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించినా ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు ఇచ్చారు.మెట్రో విస్తరణలో భాగంగా రాయదుర్గం - ఎయిర్ పోర్ట్ మార్గాన్ని ప్రభుత్వం ఇప్పటికే రద్దుచేసింది, దీనిపై ప్రభుత్వం మరోమారు పునరాలోచన చేయాలి. మెట్రోకు రూ.1100 కోట్లు కేటాయిస్తే.. రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారు మూసీ ప్రాజెక్టుకు రూపాయలు 1500 కోట్లు కేటాయించినా కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారు. గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేశారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో ఊహల నగరంలో విహరిస్తూ ఉన్న నగరమైన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీస్తున్నారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు అడిగితే..రూ.3100 కోట్లే కేటాయించారు. జలమండలికి ఇప్పటికే రూ.1500 కోట్లు అప్పులున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెద్దలు కేసీఆర్ 1062 కోట్లతో కొండపోచమ్మ నుంచి 10 టీఎంసీల తరలింపునకు చర్యలు చేపట్టగా, గోదావరి 2,3 ఫేస్ కింద మల్లన్న సాగర్ నుంచి మరో 6 వేల కోట్లు భారం పడేలా ఈ ప్రభుత్వం ప్లాన్ మార్చింది. ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రజలపై 6 వేల కోట్ల భారాన్ని మోపుతున్నారు ఉమ్మడి పాలనలో జలమండలి ముందు నీళ్ల కోసం ధర్నాలు జరిగేవి. కేసీఆర్ హయాంలో అందరికి సరిపడినన్ని నీళ్లిచ్చారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు పడినా ట్యాంకర్లు ఎందుకు పెరిగాయి. గోదావరి 2,3 దశలు పూర్తికావడానికి 2,3పడుతుంది. సాగర్ నుంచి 270 ఎంఎల్డీ కృష్ణా నీళు హైదరాబాద్ వస్తున్నాయి. రూ.800 కోట్లు ఖర్చు చేస్తే కోదండాపూర్ నుంచి నీళ్లు తేవొచ్చు. రాబోయే వేసవిలో నీటి అవసరాలపై జలమండలికి వేసవి కార్యాచరణ ప్రణాళిక లేదు. నాగార్జున సాగర్లో డెడ్ స్టోరేజీ వచ్చింది. కేసీఆర్ హయాంలో చేపట్టిన సుంకిశాల 80 శాతం పూర్తయ్యింది. ఈ పనులు పూర్తి స్థాయిలో పూర్తవుతే సాగర్ లో డెడ్ స్టోరేజ్ సమస్య ఉండదు. మెగా కంపెనీ నిర్లక్ష్యం వల్ల సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలింది. మెగా కంపెనీ మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పలేదు. డెడ్స్టోరేజీ నుంచి తరలించే మోటర్ల ఖర్చు మెగా కంపెనీ భరించాలికేసీఆర్ హయాంలో హెచ్ఎండీఏ ఆదాయం నెలకు రూ.120 కోట్లుండేది. కానీ గత ఏడాదిగా హెచ్ఎండీఏ ఆదాయం రూ.50 కోట్లు దాటడం లేదు హెచ్ఎండీఏని భూములు అమ్ముకోవాలని ప్రభుత్వం చెబుతోంది. కానీ హైడ్రా వల్ల భూములు కూడా అమ్ముకోలేని పరిస్థితి.కేసీఆర్ హయాంలో 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా. ఇప్పుడు హైదరాబాద్లో మళ్లీ కరెంట్ కోతలు మొదలయ్యాయి. కేసీఆర్ హయాంలో గ్రేటర్ గ్రిడ్ ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్లో 72 సబ్ స్టేషన్లు అవసరమని గతంలోనే అధికారులు ప్రతిపాదనలు ఇచ్చారు. కానీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఒకేసారి 200 సబ్స్టేషన్లకు టెండర్లు పిలవగా, పనులు లాభదాయకంగా లేదని కంపెనీ వెనక్కిపోయిందిహెచ్ సిటీ పనులు ప్రారంభించినా.. సమీక్షలులేవు..పట్టింపులేదు. ఇంతపెద్ద హైదరాబాద్ నగరం నుంచి మంత్రి లేరు. ఎస్ఆర్డీపీ, ఎస్ఎన్డీపీ రెండో విడత పనులు కొనసాగించాలి. ఎలివేటెడ్ కారిడార్ల పనులు ఏడాదైనా అతీగతీలేదు. 200 కోట్లతో చేపడుతున్న మియాపూర్-గండిమైసమ్మ రోడ్డు పనులలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి క్లియరెన్స్ లేక ముందుకు సాగడం లేదు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.జీహెచ్ఎంసీ పరిధిలో 40 శాతం వీధిలైట్లు వెలగడం లేదు. గత సంవత్సరన్నర కాలంగా అసలు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో హైదరాబాద్లో చీకట్లు అలుముకున్నాయి. శాంతిభద్రతల నిర్వహణకై టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర పరిధిలో లక్ష కెమెరాలను ఏర్పాటుచేసినా వాటి నిర్వహణ లోపంతో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుంది.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను గుర్తించి మా నాయకులు, కార్మిక పక్షపాతి, పెద్దలు కేసీఆర్ వేతనాలను బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 7వేల నుంచి 12 వేలకు పెంచడం జరిగింది. 2023 ఎన్నికలలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే 18 వేలకు జీతాలను పెంచుతామంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వారు ఇచ్చిన హామీ ప్రకారం పారిశుద్ధ కార్మికులకు 18 వేల జీతాన్ని అందజేయాలి.

యంత్రాలతో రోడ్లను వచ్చేందుకు రాంకీ సంస్థకు పనులు అప్పజెప్పినా, అది ఆచరణ సాధ్యం కాకపోవడంతో రోడ్లను కార్మికులే ఊడుస్తున్నారు. రోడ్లు ఊడ్చేది కార్మికులైనా బిల్లులు మాత్రం రాంకీ కి వెళు తున్నాయి. ఆస్తి పన్ను వసూళ్ల విషయంలో ప్రభుత్వం గృహ నిర్మాణాలకు వ్యాపార నిర్మాణాలుగా ఆస్తి పన్నులు విధిస్తుంది. యాభై, 60 గజాల ఇండ్ల వారికి కూడా 100% పెనాల్టీ లతో 3 సంవత్సరాల ముందుగా టాక్సీలను వసూలు చేయడం అత్యంత బాధాకరం. 50, 60 గజాల ఇండ్లలో గతంలో ఉన్న ఆస్తి పనులనే వసూలు చేసి ఆస్తి పన్ను బెడద నుండి వారిని తప్పించాలి. గత సంవత్సరన్నర కాలంగా కుత్బుల్లాపూర్ లోని నిజాంపేట్, దుండిగల్ మండలాల పరిధిలోని పలు ప్రాంతాలలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. ఇది ఎంతలా అంటే ఆయా ప్రాంతాలలోని ప్రజలు బయటికి వచ్చి తమ నిరసనను తెలియజేస్తున్నారు. కాలుష్య నియంత్రణలో ప్రభుత్వ చేతగానితనం స్పష్టంగా కనబడుతుంది. నగరంలోని జనాభా పెరుగుదలకు అనుగుణంగా కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నలుమూలల నిర్మించ తలపెట్టిన టీమ్స్ ఆసుపత్రుల పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనుల పూర్తిపై ప్రభుత్వం 8- 9 నెలల్లో పూర్తి చేస్తామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. నో ఎల్ఆర్ఎస్ నో బిఆర్ఎస్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వారి మాటను నిలబెట్టుకుంటూ పేదలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ స్కీంను వర్తింప చేయాలన్నాలన్నారు.

## ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారయత్నం

# దూకేసిన యువతి

**హైదరాబాద్-నవభూమి:** ఎంఎంటీఎస్ రైలు బోగీలో దారుణం జరిగింది. ఒంటరిగా ఉన్న ఓ యువతిపై యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ కొంపల్లి లో ఎంఎంటీఎస్ ట్రైన్ లో ఒంటరిగా యువతి ప్రయాణిస్తోంది. ఆ బోగీలో ఇంక ఎవరూ లేరు. దీంతో అదే బోగీలో ప్రయాణిస్తున్న యువకుడు.. యువతిపై కన్నేసాడు. అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో యువకుడి నుంచి తప్పించుకునేందుకు యువతి రన్నింగ్ ట్రైన్లో నుంచి కిందికి దూకేసింది. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన స్థానికులు యువతిని సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్కు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు ఆస్పత్రికి చేరుకుని బాధితురాలి నుంచి స్టేట్మెంట్ తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె అనంతపురం జిల్లాకు చెందిన యువతిగా గుర్తించారు. మేడ్చల్లోని ఓ ప్రైవేట్ కంపెనీలో యువతి ఉద్యోగం చేస్తోంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్?లోని ఓ వసతి గృహంలో యువతి ఉంటూ ప్రైవేట్? కంపెనీలో పని చేస్తోందన్నారు. 22వ తేదీ (శనివారం) సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్కు వెళ్లి అక్కడి నుంచి ఎంఎంటీఎస్ రైల్లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్కు చేరుకుందని, తన సెల్ ఫోన రిఫేరింగ్ చేయించుకుని తిరిగి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్కు వచ్చి.. ఎంఎంటీఎస్ రైల్లో మేడ్చల్కు మహిళల కోచ్?లో బయలుదేరిందన్నారు. అప్పటికే ఆ బోగీలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మార్గమధ్యంలోని అల్వాల్ రైల్వే స్టేషన్?లో దిగిపోయారని, అనంతరం ఆ బోగీలో ఆమె ఒక్కరే ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు ఆమె వద్దకు వచ్చి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని.. అతని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో యువతి నడుస్తున్న రైలు నుంచి బయటకు దూకేసిందని పోలీసులు తెలిపారు. యువకుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు.

## మియాపూర్లో

# చైన్ స్నాచింగ్

- పురుషుడి మెడలో నుండి లాక్కెళ్ళిన దొంగలు
- సరిహద్దు సమస్యను సృష్టించిన చైన్ స్నాచర్లు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 24:** సైబరాబాద్ కమీషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ జరిగింది. వాకింగ్ చేస్తున్న వ్యక్తి మెడలో నుంచి నాలుగు తులాల గొలుసును లాక్కెళ్లారు. ఎప్పుడూ మహిళలను టార్గెట్ చేసే చైన్ స్నాచర్లు ఈసారి పురుషుడిని టార్గెట్ చేయడమే కాకుండా సరిహద్దు సమస్యను కూడా సృష్టించారు. ఈ చోరీకి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నార్నే ఎస్టేట్స్ లక్సూరియస్ విల్లా నెంబర్ 75లో నివసిస్తున్న వ్యాపారస్తుడు రాజా పూర్ణచంద్ర రావు ఆదివారం రాత్రి వాకింగ్ కు వెళ్ళాడు. సుదర్శన్ నగర్ 150 అడుగుల రోడ్డులో చంద్రబాబు నాయుడు గెస్ట్ హౌస్ సమీపంలో నడుచుకుంటూ వెళుతుండగా 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు అటువైపు వచ్చారు. వెనుక వైపు నుండి అతని మెడపై చేయి వేసి బంగారు గొలుసును లాక్కెళ్ళారు. చోరీకి గురైన చైన్ నాలుగు తులాలు ఉంటుందని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.క్రాంతి కుమార్ కేసు నమోదు చేయగా డిఐ ఆధ్వర్యంలో క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మరోసారి సరిహద్దు సమస్య:**

చైన్ స్నాచింగ్ కు పాల్పడిన దొంగలు మూడు పోలీస్ స్టేషన్ల పోలీసులకు తలనొప్పిని తెచ్చిపెట్టారు. చోరీ జరిగిన స్థలం మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల సరిహద్దు కావడంతో ఎక్కడ కేసు నమోదు చేయాలనే విషయంపై కొంత సేపు సందిగ్ధం నెలకొంది. మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్లు (డిఐ) ఈ సరిహద్దు విషయమై కొంతసేపు చర్చించినట్టు తెలిసింది. చివరికి మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి వస్తుందని నిర్ధారించడంతో కేసు నమోదు చేశారు.

# ఇంజనీరింగ్ విద్యార్థి అవయవదానం పలువురికి పునర్జన్మ, విషాదంలోనూ మానవత్వం చాటుకున్న తల్లిదండ్రులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 24 (నవభూమి ప్రతినిధి):** అనారోగ్యంతో బ్రెయిన్ డెడ్ అయిన ఓ విద్యార్థి అవయవదానంతో పలువురి జీవితాల్లో వెలుగులు నింపానున్నాడు. నందిగామకు చెందిన శివకుమార్, ప్రమీల రాణీల కుమారుడు ఆశ్లేష్ (20) ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఎల్బీనగర్‌లోని ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ కళాశాలకు వచ్చి వెళ్తుండేవాడు. అయితే గత శనివారం ఉదయం హాస్టల్ గదిలో అశ్లేష్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో తోటి విద్యార్థులు తల్లిదండ్రుల సూచన మేరకు నరగంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడికి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. తమ బిడ్డ ప్రాణాలతో లేడు అన్న విషయం తెలిసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆ విషాదంలోనూ విద్యార్థి తల్లిదండ్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆశ్లేష్ అవయవాలు దానం చేయాలని నిర్ణయించారు. విద్యార్థి గుండె, ఊపిరితిత్తులు, కార్నియాలు, లివర్, కిడ్నీలను జీవన్ దాన్ ట్రస్టుకు దానం చేశారు. అవయవ దానం చేసిన అశ్లేష్ ను, తమ కుమారుడు బతికే ఉండాలన్న ఉద్దేశ్యంతో అవయవదానానికి సిద్ధమైన తల్లిదండ్రులు శివకుమార్, ప్రమీలా రాణీలను తోటి విద్యార్థులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందిస్తున్నారు. ఆశ్లేష్ తమ మధ్య లేకున్నా ఇతరులను బ్రతికిస్తాడని ప్రశంసిస్తున్నారు.

# డా. గుమ్మడి వెన్నెల చేతుల మీదుగా ఆమని అవార్డ్స్ ప్రదానం



**ఖైరతాబాద్ మార్చి 24 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ సరస్వతి పరిషత్ హాల్ కింగ్ కోటి నందు ఘనంగా జరిగాయి శ్రీ విశ్వాస సామ సంవత్సర సంగీత నృత్య నీరాజనం ఆమని అవార్డ్స్ శ్రీమతి డా. గుమ్మడి వెన్నెల చేతుల మీదుగా ప్రదానం చేశారు విశిష్ట అతిథులు కళాబందు శ్రీమతి అసహ్య రెడ్డి అవార్డు గ్రహీత విన్నార్స్ ఆత్మీయ అతిథులు (నృత్య గురువులు) శాన్వి, జాదవ్, డా ఎం హితశి, నక్షత్ర, అమోల్, మనస్వీ, రితేష్, ఎ శాంటిత,రెడ్డి,మాన్నస్వీ,హాసిని, సందీప్ సంహిత శివ కుమార్ సాహితీ, కె లాక్షిత,హాము,శ్రీ త్రిఆస్విని, కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# కెసిఆర్ ప్రభుత్వంలో నిర్మించినవే డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు

**భద్రాచలం మార్చి 24 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కొల్పోయారని, గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగుల జండా కలర్లు వేసి మా ప్రభుత్వంలో ఇచ్చాము, మేము కట్టాం అని గొప్పలు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం అని దాన్ని కూడా ప్రారంభించి మేమే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని 15 నెలల కాలంలో కాంగ్రెస్ భద్రాచలం పట్టణాభివృద్ధికి శాశ్వత పరిష్కారం ఏమి చూపిందని రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు. నియోజవర్గ ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయని దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో వంతెన కూలిపోయి ఇప్పటికి ఏడుగురు మరణించారని వెంకటాపురం ..

# గంగా జమునా తెహజీద్ పరిఢవిల్లాలి

■ **పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 24:** రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ లో నిర్వహించిన "దవాత్-ఏ-ఇఫ్తార్" విందు కార్యక్రమంలో కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీక అని, అందరూ కలసి మెలసి ఉండాలని, కుల, మతం, జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు

■ **జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి**







**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 24:** జోనల్ వ్యాప్తంగా సోమవారం ప్రజా వాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయంతో పాటు శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్ గూడ, పటాన్ చెరు సర్కిళ్లలో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 25 వినతులు అధికారులకు అందాయి. ఇందులో శేరిలింగంపల్లి జోన్-15, శేరిలింగంపల్లి సర్కిల్-4, చందానగర్ సర్కిల్-4, యూసఫ్ గూడ సర్కిల్-2, చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్నుల విభాగం, ఇంజనీరింగ్ విభాగంకు సంబంధించిన సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఆయా జోనల్ విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ తీరుపై గుస్సా

**(1వ పేజీ తరువాయి)** అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ పిల్ల సముదాయాల వద్ద హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను నిర్మించేందుకు స్థలాలను కేటాయించాలి. కొంపల్లి లోని సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రక్కనగల సర్వే నెంబర్ 25 లో ఇప్పటికే జర్నలిస్టుల కాలనీ తో పాటు ఇతర కాలనీలవాసులకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతామంటే హెచ్ఎండిఏ అధికారాలు ఎన్ఓసి ఇవ్వడం లేదు. హైదరాబాద్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా దెబ్బతిందని, మార్పు కావాలి అని కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రచారాన్ని నమ్మి కొంపల్లిలోని వేణుగోపాల్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి కాంగ్రెస్ కి ఓటు వేశానని, ఆ మార్పు వారి ప్రాణానికి ముప్పు అవుతుందని ఊహించలేదని, హైడ్రా రాకతో ప్లాట్లు అమ్ముడుపోక చివరికి ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు 40 వేల కోట్ల రూపాయల అని ఒకసారి మంత్రి చెప్పి, 1,78,950 కోట్లు అని మరోమారు ముఖ్యమంత్రి చెప్పి ప్రజలను తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నారు. ఫార్మాసిటీ రద్దు, ఫార్ములా - ఈ రద్దు, రాయదుర్గం- ఎయిర్పోర్ట్ మెట్రో రద్దు అంటూ అన్ని రద్దు చేసుకుంటూ పోతే తెలంగాణలో వాళ్ళు పెట్టేందుకు ఎవరు ముందుకు వస్తారని అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు మమ్మల్ని ఎవరూ నమ్మట్లేదని సీఎం రేవంత్ రెడ్డి అనడం చూస్తుంటే, రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు నిజమా? సీఎం చెప్పింది నిజమా? అనే దానిలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని, తెలంగాణలో పెట్టుబడుల అంశంపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 2023 - 24 నాటికి 2.41 లక్షల కోట్ల రూపాయల ఎగుమతులతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిస్థితి పరిచి 2.75 లక్షల ఉద్యోగాలను కల్పించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో కేవలం 41 వేల ఉద్యోగాలు, రెండవ సంవత్సరం 25 వేల ఉద్యోగాలను మాత్రమే సృష్టించగలిగారని, ఈ విధంగా పోతే వచ్చే సంవత్సరం ఎన్ని ఉద్యోగాలు ఇస్తారనే దానిపై ప్రభుత్వానికి అవగాహన లేదు. తెలంగాణ రైజింగ్ అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైజింగ్ విషయం పక్కన పెడితే తెలంగాణ స్థాయి పడిపోకుండా చూస్తే చాలు. ఫోర్త్ సిటీ లో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం అసలు ఫోర్త్ సిటీకి జాగా తెచ్చింది కెసిఆర్ అనే విషయాన్ని ఎందుకు ఒప్పుకోరు? బిఆర్ఎస్ ప్రభుత్వహయంలో మున్సిపల్ శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఫార్ములా - ఈ రేస్ నిర్వహణతో హైదరాబాద్ నగరానికి ప్రపంచఖ్యాతిని తీసుకువస్తే అందులో ఏదో జరగరాని తప్పు జరిగిందన్నట్టు గద్వాల్ పెట్టిన ప్రభుత్వం 2032లో ఒలంపిక్స్ ను హైదరాబాదు నగరంలో 2 లక్షల కోట్లతో నిర్వహిస్తామనడం చూస్తుంటే. గూట్ల రాయితీయనోడు ఎట్ల రాయితీస్తా అన్నాడంటా. అనే విధంగా ఉంది.

# యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 24 (నవభూమి ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వం గత 17 నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు. కేటగిరి -1 కింద రూ. లక్ష వరకు రుణం అందించి 80% రాయితీ ఇస్తుందని, క్యాటగిరి -2 కింద రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70% రాయితీ కల్పిస్తుందని, కేటగిరి-3 కింద రూ. 2 నుండి రూ. 3 లక్షల వరకు రుణాలను అందజేసి 60% రాయితీ ఇవ్వనుందని తెలిపారు. రుణాలు పొందిన యువత స్వయం ఉపాధి పొందేందుకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే స్వయం ఉపాధి పొందేందుకు గాను మార్గదర్శకాలను విడుదల చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ 5వ తారీకు లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా బలపడాలని కోరారు

# మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డిని సన్మానించిన కాలనీ మహిళలు



**కుత్బుల్లాపూర్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** జై సంతోష్ నగర్ లో సిసి రోడ్డు పూర్తి ఐన సందర్భంగా బస్తీ లోని మహిళలు శ్యామల లక్ష్మి లావణ్య సంధ్య స్వాతి మంగతాయారు నాగేశ్వరరావు నాగరాజు గణేష్ గణపతి హరినారాయణ తో కలిసి కమిటీ ప్రెసిడెంట్ కిషన్ చారి అంజయ్య గౌడ్డి బాలరాజు 130 డివిజన్ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు

# జీహెచ్‌ఎంసీలో 27 మంది న్యాక్ ఔట్ సోర్స్ ఇంజనీర్ల సస్పెన్షన్:

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి


GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

MEMO

File No.TP/EST/0003/2024/JR.ASST-4,ACP-3,TP,HO

**హైదరాబాద్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** కమిషనర్ ఇలంబర్తి సంచలన నిర్ణయం తీసుకున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న న్యాక్ అవుట్ సోర్సింగ్ 27 మంది ఇంజినీర్లను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. క్రమశిక్షణ, అక్రమాలకు పాల్పడుతున్నవారితో చెడ్డ పేరు వస్తుందని, వారిని విధుల్లో నుంచి తొలగిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. కొంతకాలంగా గ్రేటర్లో ఆక్రమణలపై ఇంజినీర్లు తనిఖీలు చేయకపోవడం, చేసినా చర్యలు తీసుకోకపోవడంతో తొలగించినట్లు తెలిపారు

# కంటోన్మెంటులో నివసిస్తున్న పేదలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలి

- మహిళల ఆత్మగౌరవం కాపాడడానికి సహకరించండి
- మరుగుదొడ్లు లేక మహిళల ఆందోళన
- భూ బదలాయింపు చేసి శాశ్వతంగా సమస్య పరిష్కరించాలి
- అసెంబ్లీలో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అభ్యర్థన




**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , మార్చి 24 :** మహిళల ఆత్మగౌరవం కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ఆందోళన వ్యక్తం చేశారు . సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో జీరో అవర్లో కంటోన్మెంట్ సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు . కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పక్షపాతిగా నిలిచిందని అనేక కొత్త కొత్త పథకాలు తీసుకొస్తున్నామని అని చెప్పారు . కానీ కంటోన్మెంట్లో మాత్రం మహిళలకు కనీస సౌకర్యమైన ఆత్మగౌరవం కాపాడుకోవడానికి మరుగుదొడ్ల సౌకర్యం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్లో బ్రిటిష్ కాలం నాటి నుండి మిలిటరీ స్థలాల్లో చిన్న చిన్న గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారికి పట్టా లేకపోవడం వల్ల వారికి ఏ రకమైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించలేకపోతుందని చెప్పారు . ఎలాంటి వసతులు ఏర్పాటు చేయాలన్న మిలిటరీ అధికారులు అడ్డువస్తున్నారని సంబంధిత మిలిటరీ అధికారులతో చర్చించి స్థలాల మార్పిడి చేయించి సుమారు 11 వేల మంది ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఉందని వివరించారు. నందమూరి నగర్, 108 బజార్ , సాయిబాబా హాట్స్, చిన్న తోకట, మడ్ఫోర్ట్ ప్రాంతంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అలాగే ఎయిర్ పోర్ట్ ను ఆనుకొని ఉన్న అన్నా నగర్ , రసూల్ పుర , శ్రీరంగ గార్డెన్స్ లాంటి ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి స్థలం యొక్క యజమాని పత్రాలు లేని కారణంగా ఆందోళన చెందుతున్నారని వివరించారు . కంటోన్మెంట్ ప్రజల పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని ఆయన కోరారు

# మచ్చ బొల్లారంలో హిందూ స్మశాన వాటికను రక్షించండి

- ప్రమాదంలో కార్గిల్ యుద్ధ అమరుడు రామ్ చందర్ సమాధి
- అసెంబ్లీలో అభ్యర్థించిన మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి




**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 24 :** మచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటికలో ఎలాంటి అనుమతులు లేకుండా రాంకీ సంస్థ చెత్త డంపింగ్ గోడౌన్ లో ఏర్పాటు చేయటంతో చుట్టుపక్కల సుమారు 40 కాలనీలవాసులు దుర్గంధం వల్ల ఆందోళన చెందుతున్నారని, ప్రధానంగా 1999 కార్గిల్ యుద్ధ వీరుడు లాన్స్ నాయక్ రామ్ చందర్ సమాధికి ప్రమాదం లో ఉందని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ప్రశ్నోత్తరాలు సమయంలో మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించిన అనేక సమస్యలను వివరించారు. అందులో ప్రధానంగా గత పది రోజులు గా అల్వాల్ సర్కిల్ పరిధిలో మచ్చ బొల్లారం డివిజన్లోని మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలో రాంకీ సంస్థ చెత్తను సేకరించి ఎప్పటికప్పుడు తరలించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా హిందూ స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి అక్కడే గోడౌన్ ఏర్పాటు చేయడానికి సన్నద్ధమవుతుందని వివరించారు. దీని ద్వారా సుమారు 40 కాలనీవాసులు దుర్వాసన వల్ల ఆందోళన చెందుతున్నారని వారు గత వారం రోజులుగా మహిళలతో కలిసి నిరాహార దీక్షలు చేపట్టారని ఇదే అంశాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి మెమొరం సమర్పించి ప్రజల సమస్యల దృష్టికి తీసుకెళ్లనని వివరించారు . మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలో కార్గిల్ యుద్ధ వీరుడు రామ్ చందర్ సమాధి కూడా కబ్జాకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ కేవీఆర్
- ఆరుట్లలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





**ఇబ్రహీంపట్నం, మార్చి 24 (నవభూమి ప్రతినిధి):** రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహ్మద్ బురాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల మాజీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ సలాం ఆజాద్, చీదేడు మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, ఎన్నిదుల సురేష్, మహ్మద్ ఇమ్రాన్, అజీమ్, గఫార్, ఇర్ఫాన్, పాండాల శ్రీనివాస్, దూసరి రాజు తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ బిఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్- మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ల సముదాయంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ బిఆర్ ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు వారు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరాభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయని, ముస్లిం సోదరులు నెలరోజుల పాటు అత్యంత కఠిన నియమాలతో అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూరం తినిపించి ఉపవాసన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సీనియర్ నాయకులు ఈ శ్రీనివాస్, మరియు ముస్లిం సోదరులు,పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ : నవభూమి ప్రతినిధి:** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజు కు రూ.60,000/-జి. లక్ష్మిమ్మ కు రూ. 35,000/-ల చెక్కులు అందజేశారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్ సర్కిల్ పరిధిలో
# రూ.6 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- రూ 119 లక్షల వ్యయంతో ఎలక్ట్రికల్ పనులకు నిధులు
- నూతనంగా ఫైర్ స్టేషన్ మంజూరు
- సుభాష్ నగర్ నాలాపై బ్రిడ్జి, ఆర్‌యూబి పనులకు ఆమోదం




**అల్వాల్, నవభూమి ప్రతినిధి ,మార్చి 24-** : మల్కాజ్గిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికైన తర్వాత పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని.. అనతి కాలంలోనే పలు అధికారులను, సంబంధిత మంత్రులను, కార్పొరేటర్లతో కలిసి అభివృద్ధి పనులకు ఆమోదం పొందారని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, మాజీ కార్పొరేటర్ డోలి రమేష్ లు తెలిపారు. సోమవారం అల్వాల్ సర్కిల్ లోని శాంతి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అల్వాల్ సర్కిల్ లోని అల్వాల్, మచ్చ బొల్లారం, వెంకటాపురం డివిజన్లలో అంతర్గత సిసి రోడ్లు, బాక్స్ డ్రైన్ పనులకు సుమారు రూ 6 కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ కు సంబంధించిన సింగిల్ ఫేస్ ఉన్న దానిని రూ 4.5 లక్షలతో త్రీఫేస్ గా మార్చడం, రూ 55 లక్షలతో కొత్త ట్రాన్స్ ఫార్మర్ లను, రూ 50 లక్షల వ్యయంతో పాత ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, రూ 9.8 లక్షలతో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు రాబట్టగలిగామని, వెల్లడించారు. మొత్తం రూ 119 లక్షల 32 వేల వ్యయంతో ఎలక్ట్రికల్ పనులకు నిధులు మంజరాయని స్పష్టం చేశారు. అలాగే మచ్చబొల్లారం జనప్రియా వద్ద, తుర్కపల్లి, బొల్లారం రైల్ గేట్ వద్ద ఆర్ యూ బి పనులు మంజూరు అవడం జరిగిందని వివరించారు. ఇంకా ఎన్నో అసంపూర్ణంగా ఉన్న పనులను అధికారులతో మమేకమై సానుకూలంగా మలుచుకున్నామని, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సుభాష్ నగర్ కల్వర్టు పనులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. అల్వాల్ పట్టణానికి ఫైర్ స్టేషన్ కూడా మంజూరు అయిందని, సబ్ రిజిస్టర్ కార్యాలయం కూడా రాబోతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నరేందర్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, శరణ్ గిరి, శోభన్ బాబు, ప్రేమ్ కుమార్, మహమ్మద్ మోసిన్, ప్రశాంత్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువులోకి డ్రైనేజ్ మురికి నీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలి

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి






**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మన్సూరాబాద్ పెద్ద చెరువులో ఎన్నో నెలలుగా ఉన్న ప్రధానమైన సమస్య చెరువులోకి వస్తున్న డ్రైనేజ్ మురికి నీళ్లు రాకుండా కాల్వకు ఆనకట్ట వేయాలని ఈరోజు ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని లి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి లి పెద్ద చెరువు అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చెరువులో ఉన్న సమస్యలను కమిషనర్ కి వివరిస్తూ ఎఫ్ టీ ఎల్ చెరువు పైన ఉన్న కోర్టు కేసు వలన కాలువకు అడ్డుకట్ట వేయడం సాధ్యం కానీ ఎడల చెరువులో ఎస్ టీ పి పాయింట్ ఏర్పాటు చేస్తే ప్రధానమైన సమస్య పరిష్కారం అవడంతో పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కమిషనర్ కి తెలియజేశారు. చెరువులోకి వచ్చే గ్రౌండ్ వాటర్ వలన దాదాపు 60 నుండి 70 కాలనీలకు భూగర్భ నీటి వనరులు పెరుగుతాయని కావున తప్పకుండా సమస్య పరిష్కార దశగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద చెరువులో రోజు చుట్టుపక్కల కాలనీ వాళ్లు దాదాపు 500 మందికి పైగా మార్నింగ్ వాకర్స్ వస్తున్నారని ఓపెన్ జిమ్ పరికరాలు బాగా ఉపయోగపడుతున్నాయని, మరొక ఓపెన్ జిమ్ ను తొందరగా ఏర్పాటు చేయాలని తెలియజేయడంతో కమిషనర్ గారు సానుకూలంగా స్పందించి మరో మూడు నుండి నాలుగు రోజులలో ఏర్పాటు చేయిస్తానని అన్నారు. అదేవిధంగా బీరప్ప గుడి ముందు చిన్న గేటును ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల ఉన్న వాళ్ళు చెత్తను వేయకుండా చెరువును పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు అసోసియేషన్ సభ్యులు వేమారెడ్డి, వెంకట్ రామ్,భూమిరెడ్డి,నాంపల్లి రామేశ్వర్,పారంద సాయి పెద్ద చెరువు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు

## సోషలిస్ట్ రాజ్య స్థాపన భగత్‌సింగ్ ధ్యేయం

- నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి,దేశ భవితను కాపాడాలి
- అఖిల భారత యువజన సమాఖ్య మండల అధ్యక్షులు గోధ వెంకటేష్ యాదవ్

**కుత్బుల్లాపూర్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** నేడు 94వ భగత్సింగ్ జయంతి సందర్భంగా కుద్బుల్లాపూర్ నియోజకవర్గ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ లో గల భగత్సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోధా వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ సమసమాజ స్థాపనే ధ్యేయంగా,సోషలిస్టు రాజ్య స్థాపన కొరకు తన ప్రాణాలర్పించిన యోధుడు షహీద్ భగత్ సింగ్ అన్నారు,తదనుగుణంగా నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకొనందువల్ల యువత పేడతో పడుతున్నారని,వారికి సరైన అవగాహన కల్పించి ఉపాధి,ఉద్యోగావకాశాలు కల్పిస్తే యువత చెడుతోవలో వెళ్లకుండా రేపటి దేశ అభివృద్ధి పదానికి బాసటగా నిలుస్తారని తెలిపారు.దేశ భవితకు పట్టు కొమ్మలైన యువత నేడు దేశ భక్తిని విస్మరించి దైవ భక్తికి లోనౌతున్నారని దాని వల్ల భక్తి ముక్తిని ఇస్తుందోలేదో తెలియదుగానీ ప్రజలకు భక్తిని ఇవ్వలేదని , అందువల్ల ఊకదంపుడు ఉచితాలను మాని ఉపాధి కల్పించాలని అందువల్లే దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బాగుంటుందని తెలియజేసారు.కుల మత వర్గ వర్ణ ధనిక పేద తేడా లేని సమసమాజ నిర్మాణం జరగాలంటే సోషలిస్టు రాజ్య స్థాపన తోనే వస్తుందని ఆరోజే భగత్ సింగ్ కు నిజమైన నివాళులు అర్పించిన వారమౌతామని తెలిపారు.లిఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, జార్జ్,శ్రీనివాస్,భీమేశ్,సిపిఐ గేమ్ నాయకులు పి.నర్సయ్య,బాబు రావు, రాములు,హరినాథ్ రావు,యాదయ్య,ఆవుల కృష్ణ, వంగాళ శ్రీనివాస్, సహదేవ రెడ్డి, యాదగిరి, సామ్యూల్, ఇమామ్, జంబూ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత : బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ రంగా నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్హాజరైశ్రీసీతారామాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. స్వామివారి దర్శనం, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణ్ రావు, కోశాధికారి సరోజ, సత్యనారాయణ, రాం ప్రసాద్, గుమ్మడి రామకృష్ణ, ఆనంద్, కరుణాకర్, ఎళ్లప్ప, హన్మంత్ రావు, రాఘవులు, శాంత, పద్మజా రెడ్డి, దుర్గయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జైభీమ్ జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు

**మేడ్చల్ (నవభూమి బ్యూరో )** మల్లికార్జున ఖర్గే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గా సూచనల మేరకు నిర్వహిస్తున్నజై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ ర అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సన్నాహక సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిఈ కార్యక్రమంలో కార్యక్రమ కో ఆర్డినేటర్లు ఫహీమ్ ,బంద్రు శోభారాణి ,ఉజ్మ శాకిర్ ,మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి గారు,కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేశ్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ,జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు






# ఘనంగా రేర్ ఫుట్వేర్ ప్రారంభోత్సవం

■ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 24 మార్చి -** ఎల్బీనగర్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో ఎన్జీవోస్ నూతనంగా ఏర్పడిన రేర్ ఫుట్వేర్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ డిజిటల్ యుగంలో పాదరక్షకులు అనేది ఒక ఫ్యాషన్ గా మారిపోయిందని పాదరక్షలు చక్కటి అలంకరణగా ఉపయోగపడే నాణ్యత గల పాదరక్షకులు ఈ రేర్ షో రూమ్ లో సకుటుంబంగా వచ్చి కొనుగోలు చేసుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు ఫుట్వేర్ షాపింగ్లో కొత్త మైలురాయిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా అన్నారు కస్టమర్లు అందరికీ ఒకే చోట కొనగలిగే వైవిధ్యం, శైలి సౌకర్యాన్ని పొందగలిగే ఫుట్వేర్ షాపింగ్ ఏదైనా ఉన్నదంటే అది రెర్ షాపింగ్ మాల్ అని అన్నారు ఈ కార్యక్రమంలో రేర్ యాజమాన్యం మాట్లాడుతూ మా దగ్గర వందల రకాల డిజైన్లతో కూడిన పాదరక్షకులు ఉన్నాయని ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా అందుబాటులో తీసుకువచ్చామని అన్ని



తరగతుల కుటుంబాలు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కిషోర్ సంధ్య తేజ పవన్ మరియు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి రామ్ రెడ్డి మోహన్ రెడ్డి మూర్తి తదితరులు పాల్గొన్నారు

# బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి

■ ఉమ్మడి శామీర్పేట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్పేట, మార్చి 24 (నవభూమి ప్రతినిధి) :** బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. సోమవారం బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గం తూంకుంట మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం నుండి దొంగల మైసమ్మ చౌరస్తా వరకు రాజీవ్ రహదారిపై ఉమ్మడి శామీర్పేట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని అన్నారు. కార్యక్రమం లో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, శామీర్పేట మండల్ అధ్యక్షుడు వైఎస్.గౌడ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు కంటం కృష్ణారెడ్డి, వంగ లక్ష్మారెడ్డి, బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, యూత్ కాంగ్రెస్, మేడ్చల్ జిల్లా ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, జిల్లా కార్యదర్శి లతారెడ్డి, ఉపాధ్యక్షురాలు సుజాత, శామీర్పేట మండల మహిళా అధ్యక్షురాలు నర్మద, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ మానసిక పరిస్థితి బాగాలేదు

**హైదరాబాద్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** బండి సంజయ్ మానసిక పరిస్థితి బాగోలేదు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ,తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ని కించపరుస్తూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ , ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ బండి సంజయ్ మా పార్టీ అధినేత కేసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆధారాలు లేకుండా తీవ్ర ఆరోపణలు చేశారు.బాధ్యతగల పదవిలో ఉండి కెసిఆర్ పట్ల చేసిన వ్యాఖ్యలు పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. బిజెపి అధ్యక్ష పదవి పోటీ నెలకొన్న నేపథ్యంలో ఆ పదవి దక్కించుకోవడం కోసమా బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. హెూంశాఖ సహాయక మంత్రిగా ఉండి ఈ వ్యాఖ్యలు చేయడం ఆ పదవిని కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి.బండి సంజయ్ మానసిక పరిస్థితి సరిగా లేదు. కేంద్ర మంత్రిగా ఉండి ఆయన చేస్తున్న ఈ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయి.

బండి సంజయ్కి దమ్ముంటే హైదరాబాద్ కు ఒక నేషనల్ పార్క్ తీసుకురావాలి తెలంగాణకు నిధులు తీసుకురావాలి. ఆ దమ్ము, ధైర్యం లేక



ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. రెచ్చగొట్టే మాటలతో రాజకీయాలు చేయాలని బండి సంజయ్ చూస్తున్నారు. రెచ్చగొట్టే మాటలతో ప్రజలను, ఇతర పార్టీల నాయకులను కించపరిచే ఇలాంటి నాయకులను ఇప్పటికైనా ప్రధాని మోడీ బర్తరఫ్ చేయాలి

# 40, 50 గజాల ఇళ్లకు 100 శాతం పెనాల్టీలు వసూలు చేయడం ఏంటి? బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నిలదీత



**కుత్బుల్లాపూర్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈరోజు జరిగిన చర్చల్లో నలభై, యాభై గజాల ఇళ్లకు ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్ల అపరాధ రుసుం విధింపుపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ గారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలభై, యాభై గజాల ఇళ్లకు 100% పెనాల్టీ వసూలు చేస్తూ మూడేళ్ల నుంచి ముందుగానే ఆస్తిపన్ను వసూలు చేయడం ఏమిటి? కొన్ని రెసిడెన్షియల్ ఇళ్లకు కమర్షియల్ టాక్స్ ల లాగా ఆస్తి పన్ను విధించడం ఏమిటి. కుక్కల బెడద సమస్య నగరంలో తీవ్రంగా ఉంది. కాబట్టి వెంటనే ప్రభుత్వం కుక్కల బెడద సమస్యకు తగిన చర్యలు చేపట్టాలి. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆస్తి పన్ను విధింపుల విషయంలో పునః సమీక్షించి రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు ఆస్తి పన్ను బూచి నుంచి ఉపశమనం కలిగించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

# మల్లన స్వామి ప్రారంభోత్సవం

**కుత్బుల్లాపూర్ -మార్చి24:(నవభూమి ప్రతినిధి)** కురుమ సంఘం కమిటీ తరుపున పెద్దలు శ్రీరాములు ఆహ్వానం మేరకు మల్లన స్వామి ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా 129 సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ పాల్గొనడం జరిగింది.కుతుబుల్లాపూర్ కాంగ్రెస్129 సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలకృష తదితరులు

# మెట్టికానిగూడం అయ్యప్ప కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్- మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ మహదేవపురం మెట్కాన్ గూడ అయ్యప్ప కాలనీలో డ్రైనేజీ సమస్యలపై ఐడిపిఎల్ ప్రజావాణిలో జి.ఎం గారిని కలిసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి టీ బ్లాక్ ప్రెసిడెంట్ మధిరాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి

**చింతకాని, నవభూమి, మార్చి 24:** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని ఆట వస్తువులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉన్నత స్థానాల్లో నిలిచి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమర్థవంతమైన విద్యా నైపుణ్యాలు కలిగి ఉన్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని సూచించారు. అన్ని విధాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానందిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాల మోజులో పడి డబ్బులను వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ.

# భగత్ సింగ్ నగర్ దోబీ ఘాట్ స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలి

■ ప్రజావాణిలో కమిషనర్‌ను కలిసి, ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ టీమ్








**కుత్బుల్లాపూర్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** సర్వే నెంబర్ 148, చింతల్, భగత్ సింగ్ నగర్‌లో ఉన్న దోబీ ఘాట్ మొగుళ్ళకుంట ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్‌ను అక్రమంగా ఆక్రమించుకుని, గత సంవత్సరం నవంబర్ నుండి దాదాపు 2,000 గజాల స్థలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల సహకారంతో కొనుగోలు/అమ్మకాలు జరగడం, అలాగే రూముల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు., ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్‌లో ఉన్న ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి, ఆ ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. అదేవిధంగా, జగద్గిరిగుట్ట పైప్‌లైన్ నుండి వచ్చే 30 ఫీట్ల నాలాను పునరుద్ధరించి, అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలి.ఈ విషయమై చింతల్ కాలనీ ప్రజలతో కలిసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ వారంలో చర్యలు తీసుకోకపోతే హైడ్రా కమిషనర్‌కు డిప్యూటీ కమిషనర్‌పైఫిర్యాదుచేస్తామనిఅధికారులకు తెలియజేయడంజరిగింది.

ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సదానంద గారు, ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు పత్తి సతీష్, డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షులు పులి బలరామ్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ శ్యామ్, బిజెవైఎం నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఆదిత్య, రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహానగర అభివృద్ధి కై 'ఫ్యూచర్ సిటీ' ఏర్పాటు

# సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుకు నిదర్శనం

■ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ



**హైదరాబాద్ 24 మార్చి (నవభూమి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలుకన్న అభివృద్ధి చెందిన మహానగరం గా ఏర్పాడాలంటే 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం త్వరిత గతిన చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ ఆకాంక్షించారు. నగరాన్ని నాలువైపులా అభివృద్ధి చేయాలన్నదే సీఎం ఆశయమన్నారు. సోమవారం తన కార్యాలయం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ప్రస్తుత పరిస్థితిలో ఫ్యూచర్ సిటీ నగరానికి ఎంత అవసరమో వివరించారు. శ్రీశైలం - నాగార్జున సాగర్ హైవే ల మధ్య 30000 ఎకరాలను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ తో పాటు కార్బన్ రహిత నగరంగా ఫ్యూచర్ సిటీ రూపు దిద్దుకుంటుందన్నారు. రంగారెడ్డి జిల్లా లోని ముచ్చెర్ల కు 50 కి మీ దక్షిణంగా విస్తరిస్తుందన్నారు. ప్రస్తుతానికి 7 మండలాలు, 56 గ్రామాలు ఇందులో భాగంగా ఉంటాయి. ఫార్మా సిటీ కన్నా.. ఫ్యూచర్ సిటీ గా ముచ్చెర్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం ఆప్రాంత సర్వతోముఖాభి వృద్ధి కి దోహదం చేస్తుందని డా నీలిమ కొనియాడారు. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ లకు ఫ్యూచర్ సిటీ తోడవుతుందన్నారు. స్కిల్ యూనివర్సిటీ వచ్చి, యువతకు ఉపాధి అవకాశలు మెరుగు అవుతాయని వివరించారు. హైదరాబాద్ కు హెచ్ ఎం డి ఏ ఉన్నట్లుగా ఫ్యూచర్ సిటీ కి ఎఫ్ సీ డి ఏ ఉంటుంది అని ఆమె అన్నారు. హెచ్ ఎం డి ఏ పరిధి లో 10472.723 చదరపు కి. మీ ఉన్నాయని, అందులో ఎఫ్ డి సీ ఏ పరిధిలోని ప్రాంతాలు కూడా ఉన్నాయని నీలిమ వివరించారు. మహేశ్వరం, కందుకూరులను కూడా చేర్చే విషయంలో ముఖ్యమంత్రి తగు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్







**కుత్బుల్లాపూర్ - మార్చి: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని రోడమేస్త్రి నగర్ లో షేక్ నయాబ్ రసూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.రోడమేస్త్రి నగర్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు..పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం ప్రజలు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారని కొనియాడారు.అల్లా అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు,తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో షేక్ నయాబ్ రసూల్,ఖాదర్, జమీల్, మహమ్మద్ అఫ్రోజ్, సాజిద్, ముబాబషీర్, ఖదీర్, బాబ్బ,ఆజార్,ముస్లిం సోదరులు, కాలానివాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# విజేతలకు బహుమతులు అందజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 24: (నవభూమి ప్రతినిధి)** హరిహర ప్రాజెక్టు వారి సౌజన్యంతో బాచుపల్లిలో జరిగినటువంటి ఇంటర్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ సెషన్ 2 గ్రాండ్ ఫైనల్ కార్యక్రమంలో కుత్బుల్లా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో మానవుడు చాలా మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని అలాగే అనేక రోగాల వల్ల అనారోగ్య పాలవుతున్నారని కావున మానవుడు మానసిక ఒత్తిడి అదే విధంగా శారీరికంగా ఆరోగ్యంగా ఉంటూ రోగాల బారిన పడకుండా ఉండాలంటే లిక్రీడలు ఎంతగానో దోహదపడతాయని కావున ప్రతి ఒక్కరూ పిల్లలు పెద్దలు అని తేడా లేకుండా వారికి నచ్చినటువంటి క్రీడలు రోజుకు ఒక గంట సేపైనా ఆడితే మానసికంగా మరియు శారీరికంగా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలియజేయడం జరిగినదిలి . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్పొరేటర్ రావుల శేషగిరిను కలిసిన హెచ్ఎల్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు కమిటి సభ్యులు



**కుత్బుల్లాపూర్ -మార్చి24: (నవభూమి ప్రతినిధి)** హచ్ఏఎల్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు ఆరోసారి గెలిచిన సందర్భంగా వారిని కమిటీ వారితో కలిసి శుభాకాంక్షలు తెలిపినబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గఈ కార్యక్రమంలో కమలాకర్ మురళీకృష్ణ రవి కాంత్ కాలనీ నాయకులు

# విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

## కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న

**కూకట్ పల్లి, మార్చి 24, (నవభూమి ప్రతినిధి) :** విలేకరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో జరిగిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలోని విలేకరుల సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ కార్యదర్శి నాగుల అంజిబాబు, జాయింట్ సెక్రెటరీ సుజాత,ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మి, మీడియా సెల్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్, సభ్యులు రవీందర్ రెడ్డి, బెల్లం శంకర్, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# నిజాంపేట కార్పొరేషన్‌లో అడ్డగోలుగా అక్రమ కట్టడాలు

- చెయ్యి తడిపితే చాలు అక్రమం. సక్రమమే
- నిజాంపేట్ టౌన్ ప్లానింగ్‌లో అక్రమ
- దందాలు -కండ్లు మూసుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు టౌన్ ప్లానింగ్ ఎసిపి, సెక్షన్ ఇంజనీర్లు కావాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 24:(, నవభూమి ప్రతినిధి)** అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తే నోటీసులు ఇచ్చి నేలమట్టం చేస్తాం ఇది నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ అధికారులు చెప్పే మాట కానీ ఆ మాటలు చేతల వరకు రావడం లేదు పలానా చోట ప్రభుత్వ భూములు ఆక్రమించో లేదా జి ప్లస్ టు పర్మిషన్లు తీసుకుని ఎక్కువ ఫ్లోర్లు వేస్తున్నారని అలాంటి అక్రమ నిర్మాణాల పైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇస్తే అలాంటి నిర్మాణాలు ఆపడం అటు ఉంచి వారి దగ్గర నుండి 'మూటలు' అందితే చాలు అక్రమ నిర్మాణాలైనా సక్రమమైపోతున్నాయి అలాంటి పూర్తయిన నిర్మాణాలు కోకోలలు ఎవరైనా ఫిర్యాదు చేసి మరి ఒత్తిడి చేస్తే నోటీసులు ఇవ్వడం ఒకటి రెండు సీజ్ చేయడం లాంటివి చేస్తున్నా చర్యల విషయాన్ని వచ్చే సరికి టౌన్‌ప్లానింగ్ అధికారులు మిన్న కుండి పోతున్నారు సీన్ కట్ చేస్తే సదరు సీజ్ అయిన భవనంలో




యజమాని మిగిలిన పనులన్నీ చకచకా పూర్తిచేసుకుని దర్జాగా అక్కడి నుండి ఉడయిస్తున్నాడు ఈ వ్యవహారంలో చేతివాటం గట్టిగా పనిచేస్తున్నట్లు సంబంధిత అధికారుల పైన ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద కార్పొరేషన్ లో విధులను పర్యవేక్షించడానికి పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడం ఇక్కడ పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి మరియు టిపిఓ వారానికి మూడుసార్లు మాత్రమే కార్పొరేషన్ పరిధిలో విధులను నిర్వహించడం , కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఉండడం కూడా సదర్ బిల్డర్లకి కలిసి వస్తుంది గతంలో ఇక్కడ పనిచేసినటువంటి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టిపిఓ) ఒక వ్యక్తి నుంచి రూ. 1.50 లక్షలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినప్పటికీ ఇక్కడున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు మారకపోగా వారి కుటుంబ సభ్యులతో సదర అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న బిల్డర్లతో మంతనాలు జరుపుతూ అక్రమ దందాలు కొనసాగిస్తున్నట్టుగా గుసగుసలు వినబడుతున్నాయని ఇప్పటికైనా కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ పూర్తి ప్రక్షాళన చేసి పూర్తిస్థాయిలో విధులను నిర్వహించే ఎసిపి టిపిఓ లను నియమించడమే కాకుండా కాంట్రాక్ట్ ఉద్యోగుల ప్లేస్ లో పర్మినెంట్ ఉద్యోగులను నియమించాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల తరఫున లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు

# ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న
- పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణి





**కుత్బుల్లాపూర్ మార్చి:(నవభూమి ప్రతినిధి),-** మాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు, చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయమన్నారు, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు,ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలని అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు, అమెరికా లో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు, విద్యలో ముందంజలో రాణిస్తున్న
రాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యయులు రమాదేవి,రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత పాల్గొన్నారు.

# నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్లు తయారు చేసే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి





**హైదరాబాద్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** పర్యావరణాన్ని కాపాడడంలో విషయంలో జిహెచ్ఎంసి అధికారులు నాణ్యతలేని ప్లాస్టిక్ అవర్లు ఇస్తారు నిర్మూలించాలని తయారీ పరిశ్రమలపై హోల్సేల్ దారులపై కఠిన చర్య తీసుకోవాలని ఫంక్షన్ హాల్స్ హెూటల్స్ ఆసుపత్రులపై నిగా ఉండాలని వారాంతపు సంతలలో మైక్ ద్వారా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మరి జలమండలి ఎండిని కలిసి గ్రేటర్ పరిధిలో ఉన్నటువంటి చెరువుల్లో మట్టి ప్లాస్టిక్ తో నిండి, గిన్నె లా మారి గ్రౌండ్ వాటర్ భూమిలోకి పోకుండా అయిందని కావున ఉన్నటువంటి చెరువుల్లో మట్టిని తొలగించి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా రెవెన్యూ మరియు జలమండలి ఇరిగేషన్ శాఖతో సమన్వయం పరుచుకొని అట్టి మట్టిని తొలగించినట్లు అయితే మనము గ్రౌండ్ వాటర్ పెంచొచ్చు బావి తరాలకు ఒక సంవత్సరం వర్షం పడకున్నా మనం బతకగలమని నీటిని ఎద్దడిని ఎదుర్కొనగలమని తెలియపరచడం జరిగింది

# పాఠశాలలకు వంట పాత్రలు అందజేత

### మండల విద్యాశాఖ అధికారి టి రమ



**భద్రాచలం మార్చి 24 నవభూమి ప్రతినిధి:** పీఎం పోషన్, ఆక లిమిటెడ్ కార్పొరేషన్, ప్రభుత్వ రంగ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో భద్రాచలం మండలం 11 పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో వంట పాత్రలు మండల విద్యాశాఖ అధికారి టి రమ సోమవారం ఉదయం మండలం వనరుల కేంద్రం భద్రాచలం నందు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీ వారిని పిలిపించి అందజేయడం జరిగింది. ఈ వంట పాత్ర వివరాలు స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేసుకొని వినియోగించవలసిందిగా మండల విద్యాశాఖ అధికారి సూచించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం డి ఎం ఏజెన్సీ వారు, సి ఆర్ పి లు మరియు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్లపైకి మురుగునీరు చేరుతుంది

### సైడ్ డ్రైయిన్ నిర్మించండి

### స్థానిక సమస్యలపై సిపిఎం సర్వే



**భద్రాచలం మార్చి 24 నవభూమి ప్రతినిధి:** జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్ గుట్టపై గల ప్రాంతంలో డ్రైనేజీ నిర్మించకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వచ్చి తీవ్ర దుర్వాసన వస్తుందని చుట్టుపక్కల ప్రజలు పిల్లలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. భద్రాచలం పట్టణం 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో జగదీష్ కాలనీ శివారు ప్రాంతంలో సిపిఎం బృందం స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజలు పలు రకాల సమస్యలు సర్వే బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎల్బీజీ నగర్ శివారు లైన్ లో మిషన్ భగీరథ పైపులు వేయకపోవడం తో మంచినీరు అందడం లేదని వాపోయారు. వీధిలైట్లు వేయటం లేదని అన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు ఇంటి పన్నులు తదితర సమస్యలు సర్వే బృందం దృష్టికి వారు తీసుకువచ్చారు. సిపిఎం సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రజల మద్దతుతో కృషి చేస్తామని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వార్డు కన్వీనర్ డి సీతాలక్ష్మి శాఖ కార్యదర్శి డి రామకృష్ణ, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్



**ఖమ్మం, నవభూమి మార్చి 24 :** ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, జాషువా సాహిత్య వేదిక ఖమ్మం ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ లభించింది. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం నందు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'డాక్టర్ సీతారాం సాహిత్యం – ఒక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందినట్లు కంట్రోల్లర్ అఫ్ ఎక్సమినేషన్ వారు ప్రకటించారు. ఈ మేరకు పగిడిపల్లికి పలువురు అభినందనలు తెలిపారు

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్, దిల్సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో

## ప్రత్యేకంగా నిర్వహించిన పదవ తరగతి ఇంగ్లీష్ బోర్డు ప్రశ్నపత్ర పరీక్ష

**హైదరాబాద్, బోడుప్పల్ (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు మరో వినూత్న కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. మార్చి 24, 2025 న బోడుప్పల్ బ్రాంచ్‌లో 5వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులందరికీ పదవ తరగతి ఇంగ్లీష్ బోర్డు ప్రశ్నపత్ర పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, వారికి బోర్డు స్థాయి పరీక్షా అనుభవాన్ని అందించడం, వారి సామర్థ్యాలను పరీక్షించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ పరీక్ష ప్రత్యేకత ఏమిటంటే, తల్లిదండ్రులను పర్యవేక్షకులుగా ఆహ్వానించడం ద్వారా విద్యార్థుల ప్రగతిని ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, పాఠశాల-తల్లిదండ్రుల బంధాన్ని మరింత బలపరిచే విధంగా కొనసాగించడమే. పరీక్ష నిర్వహణ సమయమంతా క్రమశిక్షణతో కూడిన సుదీర్ఘ పాఠశాల వాతావరణాన్ని తల్లిదండ్రులు స్వయంగా అనుభవించి, తమ పిల్లలు ఎంత ప్రతిభావంతులుగా, బాధ్యతాయుతంగా పరీక్ష రాస్తున్నారో చూసి గర్వించారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ అధినేత, విద్యారత్న, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులకు మంచి విద్యను అందించడం మా ప్రధాన లక్ష్యం. ఈ రకమైన ప్రయోగాత్మక చర్యలు విద్యార్థులకు నెమ్మదిగా, కానీ స్థిరంగా మెరుగుపడే అవకాశం కల్పిస్తాయి. ప్రతిభావంతమైన యువ మేధావులను పెంపొందించడానికి లోటస్ ల్యాప్ స్కూల్స్ ఎల్లప్పుడూ ముందుంటాయి" అని పేర్కొన్నారు.

పరీక్ష అనంతరం విద్యార్థుల స్పందన చూస్తే, వారు ఎంతో ఉత్సాహంగా, 80% మార్కుల వరకు సాధించగలమనే నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. ఇలాంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తమ ప్రామాణికతను మెరుగుపరచుకునే అవకాశం లభించడమే కాకుండా, భవిష్యత్తులో అధిక స్థాయి పరీక్షలకు ధైర్యంగా సిద్ధం కావడంలో సహాయపడుతుంది.

వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీ మాధవ్ సంఘ్వి, శ్రీమతి నాగర్ లక్ష్మి మాట్లాడుతూ, "లోటస్ ల్యాప్ విద్యా వ్యవస్థ భవిష్యత్తు తరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తోంది. బోర్డు స్థాయి ప్రశ్నపత్రాలను ముందుగానే రాయడం ద్వారా విద్యార్థులు పరీక్షా భయాన్ని దాటి, మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలుగుతున్నారు. మా విద్యార్థుల సాహసం, కృషి, నిబద్ధత అన్నీ కలిపి, వీరు తమ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక భూమిక పోషిస్తున్నాయి" అని వెల్లడించారు. ఈ కార్యక్రమం మరోసారి తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమైనదో తెలియజేసింది. తల్లిదండ్రులు స్వయంగా పరీక్షా హాల్‌లో పర్యవేక్షకులుగా వ్యవహరించడం ద్వారా, తమ పిల్లలు ఎలా అభివృద్ధి చెందుతున్నారు, ఎంతకష్టం చేస్తున్నారు అనేది నేరుగా గమనించగలిగారు.

ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో ముందంజలో ఉంది. భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక మరియు ప్రయోగాత్మక విద్యా విధానాలను అందించేందుకు పాఠశాల శ్రేణులు కృషి చేస్తూనే ఉంటాయి.










# గుండాల సొసైటీలో కోట్ల రూపాయల అవినీతి

- సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి రికవరీ చేయాలి
- బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్

**గుండాల మార్చి 24 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీలో జరిగిన అవినీతిని వెలిక్కి తీయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు కొమరం శాంతయ్య, మాచర్ల సత్యం డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గుండాల కోపరేటివ్ సొసైటీలో 2020 నుండి 24 వరకు ప్రజాదనాన్ని గోల్మాల్ చేశారని అన్నారు. 1) మొక్కజొన్న కొనుగోలులో దాదాపుగా 22 లక్షల రూపాయలు,

2) మందు కట్టాలు మొత్తం లారీలు 199 ఒక్క లారీ కి వచ్చేసి 445 బస్తాలు ఒక్క బస్తా కు అదనంగా రూ.16 ల చొప్పున లాభంకు అమ్ముకున్నారు. దాదాపు రూ.14,16,880 లు దండుకున్నారు. 3). పెర్టిలేజరు పురుగు మందులు ఎక్స్పైర్ అయిపోయాక రిటన్ ఇవ్వకుండా పడేసిన మందులు రైతులకు అంతగట్టి కింది నుంచి పైకి దాకా అధికారులు కోట్ల రూపాయలు మింగడం, జిల్లా ఉన్నత అధికారులు చూసి చూడనట్టు ఉండటం అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఆళ్లపల్లి గోడం లీజ్ కిరాయిలు 7500 రూపాయలకు అగ్రిమెంటు కానీ యజమానికి కిరాయి, రూ.2500 లు ఇస్తున్నారు. అంటే ప్రజల సొమ్మును ఇంత దోపిడీ చేస్తున్న కోపరేటివ్



యజమాన్యంపై చట్ట రిత్యా చర్యలు చేపట్టాలని ఈ నాలుగు సంవత్సరాల అవినీతిని కోపీర్యేడువ్వ్ సొసైటీ డైరెక్టర్లు, చైర్మన్ దోచుకున్నారని అన్నారు. కేవలం సొసైటీ సిఇఓ

పూనెం, రాంబాబును సస్పెండ్ చేసి చేతులు దులుపుకొన్నారని అన్నారు. గుండాల సొసైటీ లో జిల్లా ఉన్నత అధికారులు పాత్ర చాలా ఉందని వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుండాల సొసైటీ సిబ్బంది పాత్ర పై కూడా విచారణ జరిపించాలని కోరారు. గుండాల అల్లపల్లి మండలాల సొసైటీలలో జరుగుతున్న కోట్ల రూపాయల అవినీతి నీ వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ మంత్రులు నూ డిమాండ్ చేశారు. గుండాల ఆళ్లపల్లి కోపరేటివ్ సొసైటీలో జరుగుతున్న కోట్ల రూపాయల అవినీతి పై సీపీఐ యం యల్ ప్రజాపంథా మాస్ లైన్ దశల వారి ఉద్యమం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూనెం మంగయ్య, సనప కుమార్, పూనెం లక్ష్మయ్య, ఎట్టి రాంబాబు, ఊకే శ్రవణ్, కల్తి రామన్న, కల్తి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు